గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.రాజశేఖర్ రెడ్డి

రిట్ పిటిషన్ నెంబరు.86/2015

**ఉత్తర్వు:**

జాన్ డీర్ తయారీయైన , బ్లేడ్ –5310తో ఉన్న, నెంబరు.ఎపి.20 టిబి5291 రిజిస్ట్రేషన్ నెంబరు గల 2011 మోడల్, భారీ శక్తి గల 'ట్రాక్టర్' విడుదల కొరకు , ముఖ్య క్లెయిమ్ అప్లికేషన్ను లేక మధ్యంతర అప్లికేషన్ల పై గానీ తగిన ఉత్తర్వులు జారీ చేయుటలో , రెండవ ప్రతివాది యొక్క నిశ్చర్యపై , మాండమస్ రిట్ ప్రకటనను కోరుతూ ప్రస్తుత రిట్ దాఖలు చేయబడినది.

2. పైన చెప్పిన వాహనమునకు తాను యజమానియని , మరియు –3 నుండి 5 వరకు గల ప్రతివాదులు తేది .19-11-2014న దానిని స్వాధీనం చేసుకున్నారనియు పిటిషనరు యొక్క కేసు.తదుపరి, తేది.12-12-2014న వాహనం విడుదలను కోరుతూ పిటిషనరు దరఖాస్తు వేసెను.ఇప్పటివరకు, చెప్పిన దరఖాస్తుపై ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయబడవు.ఆ వ్యథతో, ప్రస్తుత రిట్ పిటిషన్ దాఖలు చేయబడింది.

3. పిటిషనరు యొక్క విద్యావంతులైన న్యాయవాది వాదన వినినాము.

4. వాహనాన్ని కనుక అలాగే వుంచినట్లయితే మరియు ఎండకు మరియు వానకు విడిచి పెట్టినట్లైతే , అది చెడిపోతుందని , పిటిషనరు యొక్క విద్యావంతులైన న్యాయవాది నివేదించెను .అటవీ చట్టం క్రింద పిటిషనరు ఏ నేరము చేయలేదనియు , అందువలన, అతని వాహనాన్ని విడుదల చేయాలని ఆయన తదుపరి నివేదించెను.

5. పిటిషనరు యొక్క విద్యావంతుడైన న్యాయవాది నివేదనలు బట్టి , మరియు మూడవ ప్రతివాది ముందు తేది .12-12-2014. నుండి పిటిషనరు వేసిన దరఖాస్తు పెండింగులో ఉన్నందు వలన , ఈ ఉత్తర్వు ప్రతి అందిన రెండు వారాల వ్యవధిలోగా , మూడవ ప్రతివాది , దానిని పరిగణించి , మరియు తగు ఉత్తర్వులు జారీ చేయవలెను.

6. ఆ ప్రకారంగా, రిట్ పిటిషన్ పరిష్కరించబడినది .ఖర్చులు లేవు.ఇతర పిటిషన్లు, ఏదైనా పెండింగ్ లో ఉంటే, అవి ముగించడమైనది

**న్యాయమూర్తి ఎ.రాజ శేఖర్ రెడ్డి**

తేదీ: 07.01.2015